## నేడు కల్వకుర్తి పశువుల సంత వేలం పాట

**- కమిషనర్ మహమ్మద్ షేక్**



**కల్వకుర్తి ఏప్రిల్ 1 (అక్షర గళం)** కల్వకుర్తి పశువుల సంత వేలంపాటను నేడు గురువారం మధ్యాహ్నం 2 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో వేలంపాట కార్యక్రమం నిర్వహిస్తామని కమిషనర్ షేక్ మహమూద్ తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వ్యాపారులు రేపు మధ్యాహ్నం ఒంటి గంటలు రూ.10లక్షలు డిపాజిట్ చేసి పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఇతర నియమ నిబంధనలు తెలుసుకునేందుకు కార్యాలయంలోని సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

### రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర రైల్వే మంత్రితో

## మల్లు రవి భేటీ



**కల్వకుర్తి ఏప్రిల్ 1( అక్షర గళం)** నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభివృద్ధిపై ఎంపీ డాక్టర్ మల్లు రవి ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి నాగర్ కర్నూల్ జిల్లాలోని పెండింగ్ రైల్వే ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా అలాగే కల్వకుర్తి నుండి మాచర్ల వరకు కొత్త రైల్వే లైనును చేపట్టాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. డోర్నకల్ - గద్వాల మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి ఈ ఏడాది బడ్జెట్లోనే నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ లైన్ అందుబాటులోకి వస్తే ప్రాంతీయ రవాణా వ్యవస్థమెరుగుపడుతుందన్నారు.

## భార్య భర్తల మధ్య విభేదాలు...

**- మనస్థాపంతో భర్త ఆత్మహత్య**



**కీసర,ఏప్రిల్ 01,(అక్షర గళం)** :భార్య భర్తల మధ్య గొడవతో మనస్థాపానికి గురైన భర్త ఆత్మహత్య కు పాల్పడిన ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కీసర సీఐ ఆంజనేయులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.కీసర మండలం అహ్మద్ గూడ శ్రీలక్ష్మి ఎంక్లేవ్ కు చెందిన వీణపాణి ఆమె భర్త డాక్టర్ జోసెఫ్ ల మధ్య గత కొంత కాలంగా గొడవలు, విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 31న తన భర్తకు తనకు గొడవలు ఉన్నాయని కీసర పోలీస్ స్టేషన్ లో భర్తపై ఫిర్యాదు చేయగా కేసును నమోదు చేశామని తెలిపారు. అదే రోజు సాయంత్రం వీణపాణి భర్త అయిన డాక్టర్ పసల జోసెఫ్ వినోద్ కుమార్ (40) ఔటర్ రింగ్ రోడ్ రాంపల్లి దాయరా వద్ద కారులో గుర్తు తెలియని ఇంజక్షన్ ద్వారా ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తండ్రి ఆరోగ్యమయ్య పోలీస్టేషన్ లో కోడలు పై ఫిర్యాదు చేశాడు. నా కుమారుడు డాక్టర్ జోసెఫ్ వినోద్ కుమార్ అతని భార్య వీణపాణి మానసిక వేధింపులు తట్టుకోలేక ఆవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని తండ్రి ఆరోగ్యమయ్య బోరున విలపించాడు. మృతిచెందిన జోసెఫ్ వినోద్ కుమార్ మృత దేహానికి పోస్ట్ మార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఈ రెండు కేసులను అనుసంధానించి సంబంధిత అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి సాక్ష్యాధారాల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి



**కల్వకుర్తి ఏప్రిల్ ఒకటి (అక్షర గళం)** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డుకు చెందిన వాజిద్ (52) బుధవారం ఉదయం జడ్చర్ల- కోదాడ (167) జాతీయ రహదారి దాటుతుండగా జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వృత్తిరీత్యా లారీ డ్రైవర్గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న వాజిద్ మరణంతో ఆయన భార్య, ముగ్గురు పిల్లలు దిక్కులేని వారయ్యారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి.

### హార్ట్ ఎటాక్‌తో వ్యక్తి మృతి

## పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**కల్వకుర్తి ఏప్రిల్ 1 (అక్షర గళం)** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని బలరాంనగర్ చెందిన రగడంపల్లి శ్రీనివాసులు హార్ట్ ఎటాక్ మృతి చెందాడు. బుధవారం మున్సిపల్ మార్చి చైర్మన్ హెడ్మాసత్యం పరమశించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ యడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 4000/- రూపాయలను వారి కుటుంబానికి ఉంది ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు, కప్పెర రామకృష్ణ, ఖాదీర్, జాంగీర్, చిరంజీవి, కృష్ణ, అర్జున్, శేఖర్, వానరాశి చందు, సిరిగిరి జగన్ తదితరులు ఉన్నారు.



తెలుగు దినపత్రిక https://aksharagalam.com
అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం
తెలంగాణ రౌండప్
బుధవారం - 1- ఏప్రిల్ 2026 - పేజీలు

### గ్రామపంచాయతీలో గ్రామసభల

## యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలి



**కల్వకుర్తి ఏప్రిల్ 1 (అక్షర గళం)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల ప్రణాళిక భాగంగా కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలలో కార్యక్రమం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రైతు విజయకుమార్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతి గ్రామపంచాయతీలో జరిగే గ్రామసభలలో కల్వకుర్తి నియోజకవర్గం లో కల్వకుర్తి శాసనసభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగే గ్రామసభలలో గ్రామ సభ అజెండా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ యాక్షన్ ప్లాన్ పై చర్చ మరియు విధివిధానాల తయారీ. చర్చ నీయాంశాలు 1.పారిశుధ్యం, 2.ఆరోగ్యం 3.రోడ్డు భద్రత 4.సంక్షేమం 5.శిశు రక్షణ & వ్యసన విముక్తి 6.రైతు సంక్షేమం 7.విద్య 8.యువత & క్రీడలు 9.మహిళా సాధికారత 10.పర్యావరణము 11 . నూతన రేషన్ కార్డులు హాజరు కావాల్సిన ముఖ్య అధికారులు గ్రామ సభలో ఈ క్రింది అధికారులు తప్పనిసరిగా పాల్గొనవలెను: వ్యవసాయ విస్తరణాధికారి, మహిళా సంఘాల అధ్యక్షులు, అంగన్ వాడీ సూపర్ వైజర్లు. ఏఎన్ఎమ్/ఆశా వర్కర్లు, విద్యుత్ లైన్ మెన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు. రేషన్ షాప్ డీలర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు ఇతర గ్రామ స్థాయి సిబ్బంది గ్రామ సభకు హాజరు కాగలరు కావున గ్రామ ప్రజా ప్రతినిధులకు,ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, గ్రామ పెద్దలకు, యువజన సంఘాలకు, మహిళా సంఘాలకు, గ్రామస్థాయి అధికారులకు, హాజరుకావాలని ఆయన కోరారు.

### నేడు పలు శుభకార్యాలు,హనుమాన్ జయంతిలో పాల్గొననున్న

## సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి ఏప్రిల్ 1 (అక్షర గళం)** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సీఈవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం లో పలు శుభకార్యాల తో పాటు హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ జయంతిలో పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కడ్తల్ మండలం పల్లెచెలుక తండా విస్లావత్ శ్రీను నాయక్ కూతురి వివాహ వేడుకకు హాజరుకానున్నారు కార్యస్థలం:-ఐవీఖ ఫంక్షన్ హాల్, అయ్యాసాగర్ గేట్.. అలాగే వెల్దండ మండలం పలుగు తండా రామావత్ లచ్య నాయక్ కుమారుడి రిసెప్షన్ వేడుక కార్యస్థలం:- తోడేటి అశోక్ రెడ్డి గార్డెన్,రాఘాయపల్లి గేట్.. మరియు ఆమనగల్ మండలం కోనాపురం గ్రామం సిరిగల్ల రామచంద్రయ్య కుమారుడి వివాహ వేడుక స్థలం:- మధుర కన్వేషన్ హాల్ రాఘాయిపల్లి గేట్.. అలాగే ఆమనగల్ పట్టణం ఉప్పు సత్యనారాయణ కుమారుడి వివాహ వేడుకకు హాజరుకానున్నారు, స్థలం:- మధనాపూర్ గేట్, మాల్.. కల్వకుర్తి పట్టణంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న హనుమాన్ శోభాయాత్రలో పాల్గొననున్నారు. పార్టీ కార్యకర్తలు అభిమానులు విధిగా పాల్గొనాలని ఆయన కోరారు.

### డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం

## కలెక్టర్‌కు వినతి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**చర్లపల్లి,ఏప్రిల్ 1 (అక్షర గళం):**ఉప్పల్ నియోజకవర్గ కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ ప్రాంతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం విషయంలో ఆలస్యంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వం భూమి స్వాధీనం చేసుకొని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాలేదని వారు పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మనూ చౌదరి ఐఏఎస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. భూమి కోల్పోయిన లబ్ధిదారులకు తక్షణమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా బాధితులు తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, స్థానిక నాయకులు మత్సగిరి, బాలరాజు, రాజు, మహిళలు మరియు పట్టాలు పొందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా అమరావది లక్ష్మీనారాయణ గెలుపు

## ధర్మం గెలిచింది

**- ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్ దాచేపల్లి శ్రీనివాసులు**

**- హర్షం వ్యక్తం చేసిన ఆర్యవైశ్యులు**



**కల్వకుర్తి ఏప్రిల్ 1 (అక్షర గళం):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల్లో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు అమరావది లక్ష్మీనారాయణ ఎన్నికల్లో ఆరు ఓట్లతో విజయం సాధించారు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల్లో హోరాహోరీ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులలో ఎన్నికలు జరిగాయి అయితే ఓట్ల లెక్కింపు సందర్భంగా ఫలితాలు నిలిపివేసి ఎన్నికల పంచాయితీ కోర్టు తిరుప మేరకు ఎన్నికలు ఓట్ల లెక్కింపు కావడంతో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా మిడిదొడ్డి శ్యాంసుందర్ పై అమరావది లక్ష్మీనారాయణ ఆరు ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బుధవారం కల్వకుర్తి ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్ మాజీ అధ్యక్షుడు దాచుపల్లి శ్రీనివాసులు నేతృత్వంలో గెలుపొందిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునికి అభినందనలు ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంధం కిరణ్ ప్రసాద్ మాట్లాడుతూ న్యాయ పోరాటంలో ధర్మం గెలిచిందని అమ్మవారి కరుణాకటాక్షాలు చూపించాయని అన్నారు.

